# Celebrated Jawaharlal Nehru Jayanthi

14.11.2017

జవహార్‌లాల్ నెహ్రూ జయంతి(బాలల దినోత్సవం)ని పురస్కరించుకొని ద్రావిడ విశ్వవిద్యాలయం భాషా భవనం సెమినార్ హాలులో ఆచార్య శారద ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేసి నెహ్రూ గారికి నివాళులర్పించడం జరిగింది. ఈ బాలల దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయంలోని తెలుగు, కన్నడ, తమిళం, ఇంగ్లీషు విభాగాలకు చెందిన రామానుజమ్మ, మునిరాజు, త్యాగరాజన్, నిషిత్ అనే విద్యార్థినీ విద్యార్థులు వేదికను అలంకరించి నెహ్రూ గారి గురించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.సత్యవాణి గారు ప్రసంగిస్తూ... నెహ్రూ గారి బాల్య జీవితం గురించి, ఉన్నత విద్యాభ్యాసం గురించి వివరించారు. అదేవిధంగా నెహ్రూ గారు భారతదేశ స్వాతంత్ర్యానికి మునుపు, అనంతరం పోషించిన ప్రధాన పాత్రను వివరించారు. ఈ సందర్భంగా భారతదేశంలో ఆయన చేపట్టిన వ్యవసాయ ప్రణాళికలు గురించి, స్థానిక సంస్థల బలోపేతానికి చేసిన ప్రణాళికలు, విదేశీ విధానాల రూపకల్పన గురించి తీసుకున్న నిర్ణయాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, డా.జయలలిత, డా.కె.శ్రీదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





